# జిగిబిగి

శ్రీ అంగర వెంకటకృష్ణారావు

నేను కథ వ్రాయడానికి కలం తియ్యగానే అది నన్ను ప్రశ్నిస్తుంది. 'ఏం వ్రాయబోతున్నావు' అని. అది యెదురింటి కోడలు భర్తని వేసిన 'ఎక్కడికెడుతున్నావు' అన్న ప్రశ్నతో జట్టు కడుతుంది.

ఇందుకే నేను విరివిగా వ్రాయలేను. కలం క్రిందపెట్టి, పైమీద తువ్వాలు వేసుగుని బయల్దేరుతాను. అలాగే రెండేళ్ల క్రితం బయల్దేరిననాడు యెదురింటిపిల్ల తొక్కుపారేయడానికి వీధిలోకివచ్చి, యాదాలాపంగా నాకేసి చూసినప్పుడు, ఆమె భర్తయెక్కడనుంచోవచ్చి, భార్య చెంపమీద ఛెళ్లునవేసి, నావేపు వోరగా యెఱ్ఱగా చూస్తూ లోపలికి చరచర పోయేడు.


నేను కలాన్ని అడిగేను, యెందుకలా యెదురు ప్రశ్నలు వేస్తావని. ఆ ప్రక్కనే, చెట్టునీడని కూచుని మా పొరుగింటి పెద్దమనిషి తన పెళ్ళిలో గ్యాసులైట్లు, బ్యాండు, పిల్లనగ్రోవి వాద్యాలు పెట్టేరని యెవరో స్నేహితుడితో చెబుతున్నాడు.

'పందిలాగు తిని పోతరిస్తావూ – అంత సేపు భోజనమా' అని భార్యచెవులు పట్టుగుని లేవదీసి బావగొట్టేడుట యెదిరింటాయన. మా ఆవిడతో వచ్చి మధ్యాహ్నం చెప్పుకుంది. కలం అంది 'నువ్వు వ్రాసేవి తొందర తొందరగా వ్రాస్తే తప్పులౌతాయి, ఆలోచించి నిదానంగా వ్రాయి' అని. నే నన్నాను 'ఆలోచించి నిదానంగా వ్రాయడానికి కాలం పడుతుంది. కాలం మారిపోతే విషయాలతత్వం మారిపోతుంది. నిన్నటి ఒప్పు నేడు తప్పు' అని.

నాకు విసుకేసింది. సంజపడుతూంది. ఎదురింటి పిల్ల వెడిపోతూంది జోరుగా. లేత గులాబిరంగు చీరలోంచినాగుపాములా పొడుగాటి జడ, తెల్లటి జాకెట్టు అగుపిస్తూ ఆమె ప్రత్యక్ష దైవానికున్న పరమ రహస్యాన్ని అవహేళన చేస్తూన్నాయి. నన్ను బిక్కు బిక్కు చూసింది. ఆమెను చూస్తే నాకు జాలి. పచ్చనిశరీరం, నల్లగలువల్లా చెంపకు చేరజేసి కళ్లు కాపురానికి వచ్చిన దగ్గరినుండీ అవి చకితకురంగిలోచనాలే.

మధ్య తోవలో పొరుగింటాయనతగిలేడు. 'ఏటిలా తొందరగా' నాప్రశ్న. పాలడబ్బాచూపిస్తూ తొందర తొందరగా అంటున్నాడు... 'పిల్లకి పాలడబ్బా... పొద్దున్నే అయిపో వచ్చింది......మా ఆవిడ...!

నేను లోలో నవ్వుకుంటాను 'సరే వెళ్ళండి.' నాలో అనుకున్నా ఆలస్యం అయితే బుగ్గలు మూరెడు సాగుతాయి... 'అన్నట్టు, యేమండోయ్! అది పాటినూల పంచలావుంది...ఎంతకి కొన్నారు?' అతడికి చమట పోస్తుంది. 'అదే అదే. ఇదే కట్టుకోడం. పాటినూలే. ఎంతుంటుందో ...నలభై చేస్తుందంటారా ... పెళ్లిలో అత్తవారు...ఏదో సందర్భంలో...ఒస్తా ...పాలడబ్బా.. ' అతని అవస్తకి నాకు నవ్వొస్తుంది. 'సరే వెళ్ళండి'




ఐదు నిముషాలు లేటయింది. ఆ పిల్ల యెటో వుడాయించింది. కేలంగిలా నా కలం జేబులోంచే మొఱిగింది, 'వెడిపోయిందేమిటి, తప్పు తప్పు. అదేమిటా దుకాణంలో! ఇలాగే అవకతవకలు వ్రాస్తావు!'

దీపాలు వెలిగినవేళ నేనూ వెళ్లా షాపులోకి.

'ఈ రిబ్బను బాగుందండీ సీతమ్మగారూ– మావాళ్ళకి తీద్దామని...' ఆమె బిక్కుబిక్కుగా నా గుండెకేసి చూచింది. ఆ చూపే అనుకున్నా అంత గట్టిగా గుచ్చుకుంది, నిజానికి కాదు. నా కలం గుండెల మీద తన్నింది. 'సీతమ్మగారేమిటి? ఆమె కష్టాలు పడుతూందని, నీకు కవిత్వం వచ్చని నోటి కేపేరువస్తే అదే?' నేను సర్దుకొన్నాను. ఇంతకీ ఆమె పేరేమిటి?

చల్లటిగాలి. పార్కులో, వుద్యానవనంలో, యెవ్వరూ చేరని కొసా సిమ్మెంటరుగుల వెనక, కోడిజుత్తు చెట్లకీ పిట్టగోడకీ నడుమ...'పార్వతి అని పిలుస్తారు నన్ను...'

నా హృదయంలో, మంచు మలశిఖరం మీద పరమశివుడి నాట్యంలో మైమరచిన అర్థభాగపు తన్మయనేత్రాలు మెరిసేయి. ఆదిలో సాయపడవచ్చిన మదనుడు వంచిన విల్లువంపుతో వంగిన ఆ హిమాచల పుత్రి కనుబొమలే యివి. వెంటనే మళ్ళీ నా గుండెల్లో యేదో గుచ్చుకుంది. మదనబాణం కాదు, మళ్ళీ నా కలమే.

'ఇంకో తప్పు.. ఇది ఆ పార్వతి కాదు. ఇది శరత్కవి దేవదాసులో పారిన కన్నీటి వరద.'

పిట్ట గోడవెనక మైదానం సిమ్మెంటరుగుమీద యెవరిదో కంఠం. అతడే మా పొరుగింటాయన. ఎవరో స్నేహితుడితో అంటున్నాడు.

'జానండీ సినీమాకు వెళ్లిందిలా వుంది.'

'డబ్బాలా వుందే. కీ నీడలో సరిగా అనడం లేదు'

'అలాగే...పాలడబ్బా......బజారుకు వచ్చి యింటికి వెళ్ళేలోగా ఆవిడ సినీమాకు వెళ్లింది కామోసు'

'ఫోం చేసేరా?'

అతడు పొడిగా నవ్వేడు. ఆ నవ్వు యే అర్థం పడితే అదే యిస్తుంది

'అదృష్టవంతులు. పెళ్ళయిన కొత్తలో మిమ్మల్ని చూడగానే పోల్చేను. మీ భార్య మిమ్మల్ని వో పిల్ల జమీందారుగా చేసింది. ఏం అభిమానం మీ ఆవిడకి మీమీద!' దీనికీ అదే నవ్వు సమాధానం.

వెక్కి వెక్కి యేడ్పు నా పరధ్యానాన్ని యెగరగొట్టింది.

'ఏడ్చి యేం ప్రయోజనం పార్వతీ.

ధైర్యం వహించు.' ఆమె వీపు నిమరబోయేను. ఆమె అదోలా బాధ పడినట్టు వీపు వంచింది.

'పురుగులా?' ఆమె పెదవులు స్పందించిపోయేయి. ఆమె మనసుమీది గాయాన్ని అదర్శం ఇప్పటిలా కప్పుతూంది. ఆమె వెక్కి వెక్కి యేడుస్తూ అంటుంది—'శరీరమల్లా నొప్పులే. రోజూ జ్వరమంచమే'

'అతడికి తెల్దా?'

తల క్రిందకు దించి, పైకి ఎదురు చూపులు చూస్తూ అంది, 'అనుమానం'

'మరిప్పు డెలా వచ్చావు?'

'ఇవాళ మీటింగుట. ఊరంటే మొహం వాచిపోయింది'

'తెలిసిపోతే?'

'విరగణానికి యెముకలు మిగిలితేనా?'

'దీనికి అంతేమిటి?'

'సముద్రం'

'అంతపని చెయ్యకు. ధైర్యం వహించు'

మళ్లీ గుండెలమీద తన్నింది నా కలం.

'ఒకసారి అన్నావు, వూరుకున్నాను. మళ్ళీ ధైర్యం చెబుతావు ఆడవాళ్ళకి! నీకుందీ ధైర్యం? ధైర్యం వుంటే నువ్వా కలెక్టరాఫీసు వుద్యోగానికి రాజీనామా యెందుకిచ్చేవు?' నాకు ఉడుకుమోతుతనం వచ్చింది.

'అవినీతికి జడిసి'

'అదీ వో మాదిరి పిరికితనమే కదా. అక్కడ నీతిగా బతకలేవా?'

'అలా ప్రయత్నిస్తే బ్రతుకు నాశనమౌతుందని పోల్చా'

'చూడు ఆ దొంగలపల్లి పాషాణరావు యెలా ఆర్జిస్తున్నాడో సవ్యసాచిలా...'

'అతడు శవాల్ని రాబందుల్లా, బ్రతుకున్న వాళ్ళని పొడుచుకు తింటాడని, అతనితో మాట్లాడేది డబ్బే గాని మరోటి కాదని ప్రతీతి. అతడు సిరస్తాదారుగా వున్నప్పుడు, రాత్రి పగళ్లని తారుమారు చేసేడు. అతడి చలవకి యెన్నో పేద సంసారాలు చల్లారేయి'

'అయితే నేం, అతడు నిర్వాకం చేస్తున్నాడు'

'కొంపలు కూల్చడం నిర్వాకమా?'

'వెఱ్ఱిమాటలాడకు. అతడికి ఎదురొత్తి దండం పెట్టేవారే గాని, నిందించే వొక్కరూ లేరు'

'ఛీ ఛీ! నువ్వు నాకలానివేనా! పదేళ్ల క్రితం యీ పాషాణరావు గుమాస్తాగా ఉన్నప్పుడు, యెంతో సత్యసంధుడని, న్యాయశీలుడనీ పొగిడేదానివి. ఇప్పుడిలా ప్లేటు మార్చేవా?'

'నేను మార్చేదేముంది. అదే మారింది. దేశమే మారింది. కాలమే మారింది. దీపముండగానే తెలివైన ప్రపంచం చక్కబెట్టుకొంటూంది.'

ఆమె కొనుక్కున్న రిబ్బను కూడా నాకిచ్చి వెడిపోతుంది. 'నాకెందుకూ?' ఆమె వెనక్కి తిరిగి వొక్కసారి బిక్కు బిక్కు చూసి చరచర నడిచింది.

ఇది గంటేళ్ల క్రిందటి విషయం.

'ఏమిరోయ్?'

'ఎవరు...శివానందం! ఎక్కడనుంచి దిగబడ్డావు?'

'చెప్తా. తొందరపడకు. మనం యికమీద తరుచు జతపడుతూంటాం...అన్నట్టు నా మూర్తి యిక్కడే వున్నాడా యింకా?'

'ఏ మూర్తి!'

'వాడురా. మా పొరుగునే వుండేవాడు కదూ... పి. డబ్ల్యు. డి. సూపరువైజరు..'

'ఓహో అతనా...సుకుమారం...'

'నిజంగా అంతేరా......చదువుకునే రోజులలో వాడు పిల్లిలా నడుస్తూ, మేకపిల్లలా మాట్లాడేవాడు. ఎంత సాత్వికుడనుకున్నావ్!'

ఇద్దరం 'కా కా' హోటలులో కూచున్నాం. మాటల సందడిలో సాయబు 'ఏం కావాలి' అని అడిగినది వినబడనే లేదు.

'కాని వొక వాడికి హిడింబిలాంటి భార్యని కట్టబెట్టేరు సుమీ. వాడు బియ్యే పూర్తిచెయ్యగానే పిల్లని పంపమంటే, తల్లిదండ్రులే పంపలేదో, ఆ పిల్లే వెళ్ళనన్నదో, మొత్తానికి లాగైతే నేం వాడి కాపురం ఆరంభం కాలేదు. మేం వుడికించేవాళ్లం...'

'ఏం కావాలీ సార్'

దుకాణంవాడికి నేను జవాబిచ్చా రెండు కప్పుల మంచి 'టీ' అని.

'ఆమ్ లెట్ తినవూ?' శివానందం.

'క్షమించు'

'ఓరినీ ఆచారమండ...అబ్బాయ్... నాకో డబుల్ ఆమ్ లెట్...కొంపతీసి బాతుగుడ్లు కాదుకద...!'

'కాదండీ తాజా కోడిగుడ్లే'

'బ్రదర్. వాడి భార్య వొస్తూనే వేరింటికాపరం పెట్టింది. వాడి ప్రాణాలు కొరుక్కు తినేదట...ఇంకా మా పొరు

(40-వ పేజీ చూడండి)

32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో., వారి
కుష్ఠు, బొల్లి, సుఖ రోగోది
చికిత్సలకు నేడే సంప్రదించండి.
నకలుమందులు చూసి మోస పోకుడు.
అన్నిభాషలలో కేట్లాగు ఉచితము.
హెడ్ ఆఫీస్: రెడ్డి అండ్ కో.,
గోపాలపురం.
(తూర్పుగోదావరి)
బ్రాంచిలు:- నెల్లూరు, బెజవాడ, రాజమండ్రి, సికింద్రాబాద్, విశాఖపట్నం, బరహంపురం మొదలగు పట్టణములలో.

ONCE AGAIN AT LESS THAN Half Price
FOR 15 DAYS ONLY.
WRIST WATCHES MADE IN FAMOUS SWISS FACTORIES. EACH GTD. 5 YRS.

GERMAN POCKET WATCH... 11/-
" SUPERIOR QUALITY.... 13/-
ENGLISH ALARM TIME PIECE 18/-

NO. 535,
5 JEWELS ROLLED GOLD 34/-
15 JEWELS " GOLD 45/-
15 " R. GOLD 20 MICRONS 48/-

NO-536,
13 SIZE CHROME CASE 18/-
5 JEWELS CHROME " 28/-
15 JEWELS ROLLED GOLD 48/-
15 J " " 20 MICRONS 52/-

NO. 537, MIRAJ SHAPE
5 JEWELS CHROME CASE 22/-
5 " ROLLED GOLD " 25/-
POSTAGE FREE ON ORDER FOR 2
H. DAVID & CO.
POST BOX NO 11424 CALCUTTA.

## జిగిబిగి

(15-వ పేజీ తరువాయి)

గుసేగా వున్నారు. వాళ్ళు...నీకు వినిపిస్తూంటాయనుకుంటూ ఆవిడ అంకెలు. !

ఆమ్లెట్ కత్తితో కోసి ఫోర్కుతో గుచ్చి వొక ముక్క యెత్తి నోట్లో పెట్టుకుంటూ సావేవు ఓరగా చూసి, ముసిముసి నవ్వుతో అన్నాడు, 'వాడి ఓర్మికి మెచ్చుకోవాలి కదూ...'

నాకు చిర్రెత్తింది. 'శివా.. మా సుకుమారాన్ని యిటీవల చూసేవూ ?'

'లేదురా. గెంతేళ్ళయింది ఎలా వుంటాడు! ఆ హిడింబి వాడిని మ్రింగివేసి వుంటుంది. !

'లేదురా వాడే దాన్ని మింగేసేడు. రోజూ మెత్తగా తంతాడు - రోజూ వో అరగంట, తప్పన్నా లేకపోయినా, పాశాలలో పీరియడ్ లా చింతకాయ పచ్చడి చేస్తాడు'

మా యెదురుగా యెదురింటాయన వొస్తున్నాడు. అతడీ రోజులలో నాకు 'నమస్తే' చెప్పుతాడు. నేను జాలిగా నమస్తే అందుకుంటా.

'అదేమిటండోయ్ పాలడబ్బాలా వుంది !'

'ఔను'

'ఇంతరాత్రి!'

'మా ఆవిడ సినీమాకు వెళ్ళింది మర్చిపోయిందనుకోంటూ...'

మర్నాడుదయం మాగుమ్మంలో, నేను దంతధావన చేస్తూంటే, పొరుగింటాయన పై కెడుతున్నాడు. నాదగ్గరకు రాగానే-

'నమస్తే'

'నమస్తే...అన్నట్టు నిన్నరాత్రి...మీ ఫ్రండట...నాకూ స్నేహితుడే...శివానందం అగుపించేడు...'

'ఓహో హో...వాడా...కులాసాగా వున్నాడా...

'వాడికేం పూలరంగడిలా వున్నాడు'

'వాడు పరమ ఛాందసుడండోయ్ ! క్లాసులో మాంసాహారుల ప్రక్క కూచునేవాడు కాడు...వాసన కొడుతుందిట... మేం వాడిని 'స్వామీ శివానందా' అని వుడికించేవాళ్లం' ★

## తీసిపోని తెలివి

(22-వ పేజీ తరువాయి)

"ఊ." అనేసి బల్ల సర్దుతూనే ఉంది లక్ష్మి. శర్మకి కుతూహలం ఎక్కువైంది

"ఐతే నీ పని బాగుంది కొన్న చీరలు పెటెలో పెట్టి పూజిస్తూ, కొత్తవాటకోసం పేచీపెడ్తావేం ?" లక్ష్మి మాట్లాడలేదు. పెదవులపై సాక్షాత్కరించనున్న చిలిపి నవ్వును దాచేస్తోంది.

"నిజం చెప్పమంటారా ఎందుకు కట్టుకోవటంలేదో ?"

"ఏమైనా రహస్య ముందా యేమిటీ కొంపతీసి ?"

"రహస్యమే. ఇన్నాళ్లు చెప్పడానికి భయపడ్డాను. కానీ, యివాళ్ల తమ ప్రతాపం తెలియవచ్చేసరికి యిక దాచడం అనవసర మనిపిస్తోంది." అన్నది లక్ష్మి ఉపోద్ఘాతంగా. శర్మకి అంతుచిక్కలేదు విషయ మేమిటో.

"ఇంతకీ దేవిగారి భావమేమిటో అవగాహన కావటంలేదు."

"దీపావళినాడు కొన్నారా ఆ చీర. అవ్వాళ్ల అరుగుమీదనుంచుని పక్కనింటి వాళ్ళ రామం కాల్చే తూటాలను చూస్తున్నాను. ఇంతలోకే రామం స్నేహితుడెవరో తూటావిసిరేసరికి నిప్పు రవ్వలు చీరమీదపడి, కుచ్చెళ్లలో పావుగజం మేర కాలిపోయింది. అప్పటినుంచీ మీకు చెప్పడానికి దడుస్తూ, పెట్టెలో దాచాను. మీరు చేసిన ఘనకార్యం ముందు యిది ఏపాటిదని యివాళ్ళ చెప్పేశాను. అరే! ఎందుకంత ఆశ్చర్యపోతారు ? మీ కంటే తెలివిగల పనేమీ నేను చెయ్యలేదులెండి"

ఆశ్చర్యంతో శర్మగుండె ఆగిపోయిందేమో ? ★

## రేడియో గింజలు

(23-వ పేజీ తరువాయి)

బుట్టకిందెట్టి డబ్బు లెక్కపెడుతూంది. చంకలో కుర్రాడు రేడియో పాటకి కర్లి మెదుపుతున్నాడు. క్లార్కుకి అర్థం కాలేదు

'బియ్యం యిక్క డెందుకుంటాయ్?' అని గద్దించాడు.

'మ రెక్కడుంటాయ్ ప్రతీవోడు యిదొటి నేర్చుకున్నాడు తిండి మీక్కేగాని మా కక్కరలేదా? ఏమో గింజలు రేడియో గింజలే తింటాం ఏం చేస్తాం?'

క్లార్కు విభ్రాంతుడయ్యాడు. అతని కేసి తట్టి, 'సరే. రెండు నిమిషా లోపిక పట్టు' అని చెప్పి తనలో తనే నవ్వుకొన్నాడు

ఇంతలో సంగీతం ఆగింది. 'చెన్నపురి బజార్లో ఈనెల పదవ తేదీనున్న ధర పచ్చి బియ్యం మొదటిరకం రెండింపీరియల మణుగుబస్తా సంచీతోసహా ముప్ఫయి నాలుగు రూపాయల నాలుగణాల నాలుగు పైసలు...' అని చదివేస్తోంది రేడియో. పల్లె పడుచు గ్రహించింది. 'ఇదా బాబూ! నేనింకా రేడియో గింజలంటే సరికొత్తబియ్య మనుకున్నాను. తిండి లేక చచ్చిపోయే కూలాటోళ్లతోటా సరసాలు. ఆ చెప్పే వాడికేనా బుద్ధుండాలి. ఆడికి లేకపోతే సదువుకున్నాడికి నీకేనా వుండాలిగందా?' అంటూ వుగ్రరూపం దాల్చి వెళ్లిపోయింది. రేడియో ధ్వనిలో క్లార్కుకి ఏమీ వినిపించలేదు. రేడియో నిత్యం ఇలా చెబుతూనే వుంది. కాని ఆ పడుచు ఆకలిమంటలతో అన్న వాక్యాల్ని మాత్రం ప్రసారం చెయ్యలేకపోయింది. ★


చదవండి / తెనుగు మాస పత్రిక


జయభారత్

— ఎడిటర్ [illegible] —

[illegible]



## సైకిళ్లు కొనండి



కొత్త సైకిళ్లను టోకు ధరలకు వాయిద్వాల పద్ధతి మీదకొనండి. సరికొత్త సరకులు. 1952 ఏప్రిల్ 30 లోగా మీ ఆర్డరు యిచ్చి ఈ అపూర్వావకాశమును వినియోగించుకొనండి సైకిళ్లు ఈ తుది తగ్గింపు అవకాశమును పోగొట్టుకొనవదు. మొదట 25% చెల్లించి మిగతా సొమ్ము ఆయిదు నెలసరి వాయిదాలలో చెల్లించవలెను.

| | | |
|---|---|---|
| హింద్ | సైకిల్ | ...రు. 155/- |
| ఇంగ్లీష్ | ,, | .. రు 185/- |
| ఫిలిప్స | ,, | .. రు 235/ |
| హెర్క్యులెస్ | ,, | .. రు 245/ |
| బి. ఎస్. ఏ | ,, | ...రు 258/- |
| రాలీ | ,, | ...రు. 365/ |

మీకు కావలసిన సైకిలుకు వెంటనే ఆర్డరివ్వండి. మీ పూర్తి అడ్రెసు, దగ్గరి రైల్వే స్టేషన్ వ్రాయండి కొత్త డన్లప్ టైర్లు ట్యూబులతో కొత్త సరుకులు గ్యారంటీ యివ్వబడినవి షరతుల ప్రకారం వేగంగా డెలివరీ ఇవ్వబడును, రైల్వే రసీదులు పంపబడుచున్నవి.

MIDLAND
TRADING Co. Ltd.,
P. Box 16605, Calcutta 4